పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీతో భరోసా



నరసాపురం రూరల్: లక్ష్మణేశ్వరంలో ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి



యలమంచిలి: మట్లపాలెంలో ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: పేదల ఆరోగ్యానికి భరోసాగా ఆరోగ్యశ్రీ నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామ సచివాలయం -1 వద్ద శుక్రవారం నిర్వహించిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచుతూ నూతన స్మార్ట్ కార్డులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. మెరుగైన ఫీచర్లతో కూడిన ఈ స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులతో ప్రజలకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా అవసరమయ్యే వైద్య సహాయం అందేలా చూస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో అతిపెద్ద మైలురాయి ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ పెంచడమని ఆయన కొనియాడారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి 3,500 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని ప్రసాదరాజు అన్నారు. ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రభుత్వ నిబద్ధతగా పని చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే ప్రసాదరాజు సూచించారు. లక్ష్మణేశ్వరం సచివాలయం-1 పరిధిలో 890 కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. 98 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా రూ.50.15 లక్షల విలువైన వైద్యాన్ని పొందారన్నారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కింద రూ.4.60లక్షల విలువైన వైద్యాన్ని పొందారన్నారు. అనంతరం అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులను ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం, మొగల్తూరు జెడ్పీటీసీ సభ్యులు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, గ్రామ సర్పంచ్ తిరుమాని వెంకట్రాజు, ఎంపీటీసీ సభ్యుడు కోలపర్తి రామకృష్ణ, దొంగ మురళీ బాల రాంబాబు, మారుతి, సువర్ణరాజు, బాలం నాగేశ్వరరావు, గోగులమండ సుగుణరావు, కడలి పద్మరాజు, డాక్టర్ ఎం.మాధురి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్య బాధ్యత జగనన్నది

యలమంచిలి: రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్య బాధ్యత జగనన్న తీసుకున్నారని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి అన్నారు. ఆరోగ్యశ్రీ వైద్యాన్ని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిన నేపథ్యంలో కొత్తగా వచ్చిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను శుక్రవారం ఆమె మట్లపాలెం గ్రామంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు సర్పంచ్ చల్లా లక్ష్మీ, ఎంపీటీసీ కడలి సునీత వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా విశ్వేశ్వరరావు (నల్లయ్య), కడలి నరసింహస్వామి, కొల్లు మాధవరావు, పేరిచర్ల వెంకట నరసింహరాజు, కొల్లాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన కిరణ్



కొల్లాటి కిరణ్

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన కొల్లాటి కిరణ్ శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికయ్యారు. కిరణ్ తండ్రి రాధాకృష్ణ రైతుగా జీవనం సాగిస్తుంటారు. తల్లి గృహిణి, ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసిన అనంతరం పట్టుదలతో ఎస్సై పరీక్షలకు సన్నద్ధమై విజయం సాధించారు. వ్యవసాయ కుటుంబం నుంచి ఆణిముత్యంగా నిలిచిన కిరణ్‌ను సర్పంచ్ కొపనాతి పల్లయ్య తదితరులు అభినందించారు.

ముందస్తు దాళ్వాతో ఎంతో మేలు

నరసాపురం రూరల్: వరి సాగులో రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను ఆచరించడం పరిపాటిగా మారిందని, దీనికి భిన్నంగా ప్రస్తుత కాలానుగుణానికి తగిన రీతిలో వ్యవసాయ యాంత్రీకరణ యాజమాన్య పద్ధతులు అవలంభించాలని మండల వ్యవసాయశాఖ ఏడీఏ ఈదా అనిల్‌కుమారి అన్నారు. శుక్రవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులు రబీ పంటకు సంబంధించి నారుమళ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. న్నారు. దీనికి తోడు తక్కువ రోజుల్లో(115) కోతకు వచ్చే వరి రకాలను ఎంచుకోవాలని వివరించారు. ఎంటీయూ 1121, ఎంటీయూ 1153, పీఆర్ 126 రకాలు అనుకూలంగా ఉంటాయని సూచించారు. ఈ ఏడాది మార్చి 31తో కాలువలు మూసేస్తారని, దానికి అనుగుణంగా ముందుగా రైతులు సన్నద్ధం కావాలని కోరారు.

క్లుప్తంగా

ధర్మకర్తల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

మొగల్తూరు: ముత్యాలపల్లిలో ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ధర్మకర్తల నియామకం కోసం ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని దేవదాయ ధర్మదాయ డిప్యూటీ కమిషనర్ ఎం.వి జయరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న ఇరవై రోజుల్లోపు తమ కార్యాలయంలో లేదా బండి ముత్యాలమ్మ ఈఓ కార్యాలయంలో కానీ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

వార్డు సచివాలయాల్లో ఈవీఎంలపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ప్రతి ఓటరూ ఓటు వేసే యంత్రాలపై (ఈవీఎం) అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ పీఎస్‌ఎస్ఆర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక 10వ సచివాలయంలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 14 సచివాలయాల వార్డు ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ లోకేష్, వీఆర్ఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి తెలుగు సదస్సు

పెనుగొండ: ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో రాష్ట్రస్థాయి తెలుగు సదస్సును శనివారం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదస్సులో విద్యా నైపుణ్యతలో మాతృభాష ప్రాధాన్యత అంశంపై చర్చిస్తామన్నారు. విశ్రాంత ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ ఆర్.మోహనరావు రాసిన పురాణగాథ లహరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని వివరించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకట రమణ, కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, కరస్పాండెంట్ డాక్టర్ కేఆర్ రాజు, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో జీవన ప్రమాణాల మెరుగు

యలమంచిలి: ప్రతి మనిషి జీవన ప్రమాణాన్ని పెంచడంలో ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల పాత్ర అమోఘమైనదని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోని అన్నారు. గుంపర్రు, కాంభొట్లపాలెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ రైతుల వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే జీవామృతం, కషాయాల తయారీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం సీసీ సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జడ్డు అనంతలక్ష్మి, కుక్కల వరలక్ష్మి, కుక్కల లీలా కుమార్ పాల్గొన్నారు.

దళితులు ఐక్యంగా ఉండాలి

పెనుగొండ: దళితులంతా ఐక్యత కలిగి అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. శుక్రవారం ఆచంట వేమవరంలో జరిగిన సమావేశంలో పెనుమంట మండల మాల మహానాడు కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా కుసుమే వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా నేలపూడి రత్నరాజు, కొంబత్తుల నాగరాజు, ఆలమూరు గ్రామ అధ్యక్షుడుగా మాత వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పిల్లి ప్రదీప్‌కుమార్‌లను నియమించారు.

క్యాన్సర్ రోగులకు సాయం

పాలకొల్లు అర్బన్: క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సహాయం అందించారని ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లు మండలం చింతపర్రుకి చెందిన కుక్కల రామారావు, అలాగే భీమవరం పట్టణానికి చెందిన సుంకర రవి సుభాష్‌కి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు. జి.సాయిబాబా, సూరిబాబు, సుంకర వెంకటరత్నం తదితరులు పాల్గొని ఆర్థిక సహాయం చేసిన వెంకట్రామరాజుకి ధన్యవాదాలు తెలిపారని వివరించారు.

ప్రతి హిందువూ ధర్మ సంరక్షణకు కృషి చేయాలి

పెనుగొండ: యావత్ హిందూ సమాజం ధర్మ సంరక్షణ కోసం కృషి చేయాలని కన్యాకుమారి వివేకానంద కేంద్ర ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కన్వీనర్ సదాశివ అన్నారు. శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనుగొండ త్యాగరాజు గాన సభలో మండలంలోని భజన, కోలాటం, సత్సంగం, హిందూ బంధువులతో హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచారంలో భజన బృందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. హరే శ్రీనివాస కోలాట మండలి బోడపాటి బేబీ కనక రాజ్యలక్ష్మీ, సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి విభాగ్ సంయోజక్ చింతాకుల గోపాల కృష్ణ, దంపనబోయిన మోహన్ కృష్ణ పాల్గొన్నారు.

కళ్లజోళ్ల అందజేత

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో కళ్ల జోళ్లు అవసరమైన వారిని గుర్తించి నెల రోజులు గడవక ముందే అవసరమైన వారందరికీ ఉచితంగా కళ్లజోళ్లు అందించడం అభినందనీయమని సర్పంచ్ కవురు భారతి అన్నారు. మండలంలోని కొత్తపేటలో 120 మందికి జగనన్న ఆరోగ్య సురక్ష కళ్లజోళ్లను సర్పంచ్ భారతి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెదపాటి వెంకటరత్నం, కవురు భాస్కరబాబు, కవురు సత్యనారాయణ పాల్గొన్నారు.

క్యాన్సర్ విషయంలో అప్రమత్తత అవసరం



క్యాన్సర్ అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎం. పద్మావతి

నరసాపురం: క్యాన్సర్ వ్యాధి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు మాదంశెట్టి పద్మావతి సూచించారు. శుక్రవారం శ్రీసూర్యా కళాశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా సదస్సుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంతో పోలిస్తే క్యాన్సర్ నిర్ధారణకు అనేక వైద్య సదుపాయాలు వచ్చాయన్నారు. కేవలం అవగాహన లేకపోవడంతో అత్యధికులు క్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. 10 నుంచి 45 సంవత్సరాల వయస్సులోపు మారికి స్క్రీనింగ్ టెస్టులు ద్వారా ముందు దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించవచ్చిని వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, రోటరీక్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, ట్రెజరర్ బొమ్మిడి సూర్యకుమారి, కార్యదర్శి అనసూయ పాల్గొన్నారు.

దుబాయ్‌లో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు



దుబాయ్‌లో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు దుబాయ్‌లో వైఎస్సార్ సీపీ ఎన్ఆర్ఐ కమిటీ మహమ్మద్ జిలాన్ బాష, తరపట్ల మోహన్, రెడ్డియ్య రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, సయ్యద్ నాసర్, చిల్లే తాతాజీ, పాస్టర్ యోహాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి హోటల్ నిహాల్‌లో సుమారు 600 మంది కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు వందలకు పైగా చీరల పంపిణీ, 150 మంది ప్రవాసాంధ్రులకు ఏపీ ఎన్ఆర్‌టీఎస్ బీమా పథకానికి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాసర్ సయ్యద్, బ్రహ్మానందం రెడ్డి, ఒగూరి శ్రీనివాస్, పాస్టర్ అనిల్, కొల్లే రవికుమార్, కటికతల ప్రకాష్, పాలపర్తి నీలిమ, గోసంగి లక్ష్మీ పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ పేపర్స్‌ను వినియోగించుకోవాలి



ఏనుగువానిలంక హైస్కూల్లో విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

యలమంచిలి: యూటీఎఫ్ ఉపాధ్యాయులు ప్రతి ఏడాది రూపొందిస్తున్న పదో తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సులువుగా పాసవ్వడానికి బాగా ఉపయోగపడుతున్నాయని ఏనుగువానిలంక మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు వినుకొండ రవి అన్నారు. గతంలో మాదిరిగానే ఆయన సహకారంతో పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 74 మంది విద్యార్థులకు శుక్రవారం యూటీఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ చేశారు. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ఎస్‌వి అవధాని, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పోలిశెట్టి క్రాంతికుమార్, మండల శాఖ అధ్యక్షులు గుత్తిందీవి శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు దండు పద్మావతి, కుసుమే శరత్‌బాబు, విజయపద్మ, గాంధీ, శ్రవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పాలకొల్లు అర్బన్: ప్రతీ విద్యార్థికి పదో తరగతి ముఖ్యమైన మలుపు అని, ఈ సమయంలో బాగా చదివి మంచిమార్కులు సాధించాలని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. యూటీఎఫ్ స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం సుధాకరరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. పాఠశాల హెచ్ఎం కోట శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరిశోధనా స్థానంలో శిక్షణ, సందర్శన

పెనుమంట్ర: మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో శుక్రవారం శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.భరతలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు మొదటి వారంలో తుపాను కారణంగా ఆలస్యంగా విత్తిన రైతులు కొంత దెబ్బతిన్నాయని ఈ పరిస్థితుల్లో రైతులు ఎక్కువగా సాగు చేసిన ఎంటీయూ 1318 రకం ఏ విధంగా పండింది? ఈ రకం సాధకబాధకాలను గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.శ్రీనివాస్, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

నరసాపురంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక



సామాజిక తనిఖీ ప్రజావేదికలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

నరసాపురం రూరల్: మండలంలోని 28 గ్రామాల పరిధిలో రూ.9.30 కోట్లతో గతేడాది ఏప్రిల్1 నుంచి 31.03.2023వ తేదీ వరకూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శుక్రవారంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో డ్వామా పీడీ ఎస్‌టీవీ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత కాలంలో చేపట్టిన సచివాలయ, రైతుభరోసా, వెల్‌నెస్ సెంటర్, రహదారుల నిర్మాణాలతోపాటు, పంట బోదెలు, చెరువులు తవ్వకం, ఉద్యాన రైతులకు పండ్లతోట పెంపకం తదితర పనుల్లో అవకతవకలు ఏమైనా జరిగాయా? అనే విధంగా ఇప్పటికే గత 15 రోజుల నుండీ సిబ్బంది గ్రామాల వారీగా పనులను పరిశీలించి ఆరా తీశారన్నారు. తనిఖీలు చేసిన రీసోర్సు పర్సన్‌లు ఇచ్చిన నివేదికల ఆధారంగా శుక్రవారం జరిగిన సామాజిక తనిఖీల్లో జరిగిన రికార్డుల్లో కొట్టివేతలు, పనుల్లో నాణ్యత లేకపోవడంతో రికవరీకి ఆదేశించారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కార్యక్రమం రాత్రి వరకూ సాగింది. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఎస్‌వీ ప్రసాద్‌యాదవ్, ఎంపీడీఓ వీకే భద్రరావు, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, స్టేట్ రీసోర్స్ పర్సన్ పొన్నమనాయుడు, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన మద్దతిచ్చినా రామానాయుడు గెలవలేడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్థానిక శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు నియోజకవర్గంలో అబద్ధాలకు తెరలేపారని దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో తాతాజీ విలేకర్లతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాబోయే ఎన్నికల్లో జనసేన మద్దతిచ్చినా గెలవడం కష్టమేననే అనుమానంతో రామానాయుడు అబద్ధాల డ్రామాలు వల్లెవేయడం మొదలు పెట్టాడన్నారు. రాష్ట్రంలో దళిత స్కీములు వెంటనే అమలు చేయాలంటూ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎదుటి వారిని వేలెత్తి చూపించేటప్పుడు మన వైపు కూడా నాలుగేళ్లు చూపిస్తాయనే విషయం ఎమ్మెల్యే నిమ్మలకు బోధపడలేనట్లుగా ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో మీ నాయకుల పొలాలకు రోడ్లు వేయించుకున్న విషయం మర్చిపోయారా? ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా నాడు సబ్సిడీపై మీ నాయకుడు ఏకంగా రూ. 25 లక్షలతో ఇన్నోవా కారు కొనుక్కున్న విషయం గుర్తులేదా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పెచ్చెట్టి కృష్ణాజీ, గంటా నరేష్, ఉనికెల రాము, కొర్రగింజల శ్రీను, ఉండ్రాజవరపు రవి, చెన్ను విజయ్, రేలంగి శ్రీను, జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావుకు ఘన నివాళి

పాలకొల్లు సెంట్రల్: మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద పివిరావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మాపు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పుట్టిన ఉద్యమమే ఈ మాలమహానాడు ఉద్యమమని అన్నారు. కార్యక్రమంలో పొన్నమండ బాలకృష్ణ, కొర్రపాటి వీరాస్వామి, బండి సుందరరామ్మూర్తి, మైలాబత్తుల మైఖేల్‌రాజు, దేవా రాజేష్, ఇంజేటి కుమార్, పెదపాటి పెద్దిరాజు, ఎస్.రాజగోపాల్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతి సందర్భంగా కొడమంచిలిలో ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీవీ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు జిత్తుక మురళీ, చింతా బాబ్జీ, కోటి శశి మధు, చెల్లా సుభాకర్, కోట రాజు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత

పెనుగొండ: మండలంలో రహదారుల నిర్మాణానికి ప్రాముఖ్యత నిస్తున్నట్లు పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) తెలిపారు. శుక్రవారం పెనుగొండ శాంతి నగర్‌లో రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మండల పరిషత్ నిధులతో రహదారుల నిర్మాణాలు, డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. దీంతో పాటు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు సహకారంతో గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతోనూ మౌలిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలోనూ రూ.20 లక్షలతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, గృహసారథి దొరారెడ్డి, కుడిపూడి సుబ్రహ్మణ్యం, గంటా సూర్యనారాయణ, భూసారపు రాము, తమనంపూడి రామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



పాలకొల్లు సెంట్రల్: రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పట్టణంలో పలు పాఠశాలలు, కళాశాలల్లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో, బీవీఆర్ఎం బాలికోన్నత పాఠశాలలు, చాంబర్స్ కళాశాల, ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి మాటాడుతూ రామానుజన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాయపూడి భవానీ ప్రసాద్, చాంబర్ కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామాజన్ జీవితం ఆదర్శనీయం

పెనుగొండ: గణిత మేథావి శ్రీనివాస రామానుజన్ జీవితం గొప్ప ఆదర్శనీయమని, రామానుజన్ సిద్ధాంతాలను ఆచరిస్తే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొంటారని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ 137 జయంతిని పెనుగొండ ఎస్వీకేపీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ప్రభుత్వ కళాశాల గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ కె.నవీన్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లోని విజేతలకు బహుమతీ ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి కవిత కుమారి, బి మామిళ్ల, కేఎల్వి దుర్గాంబ, ఎస్ శ్రీనివాస రావు, వై.కృపావరం. డీవీఎస్ శర్మ, సి.దివాకర్ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరులోని పెన్మత్స రంగరాజు ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వర్ధమని రవి సర్కార్, ఉపాధ్యాయులు ఎన్‌వీవీ సత్యనారాయణ, జాన్‌బాబు, ఎస్.ఉషామాధవి పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: గణిత మేథావి రామానుజన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీజీబీఎస్ మహిళా కళాశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.నీరజ, ఎన్ఎస్ఎస్‌పీవో రజని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీగౌతమి పాఠశాలలో విద్యార్థులకు రామానుజన్ చరిత్ర, గణితశాస్త్రంలో ఆయన చేసిన అద్భుతాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.రామచంద్రరావు, సూపరింటెండెంట్ ఎండీ ఘఫార్‌ఖాన్ పాల్గొన్నారు. శ్రీసూర్యా కళాశాలలో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. వైఎన్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు ఆధ్వర్యంలో వేడుక జరిగింది. భాష్యం పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ ప్రాజెక్టుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ వి.ఆంజనేయులు, సూపరిండెంట్ బళ్ల స్వాతి పాల్గొన్నారు.